

# పరంపర

రచన
శ్రీ కొంపెల్ల కామశాస్త్రి

★

ఇవాళ 5 నిమిషాలు ముందు వచ్చేను 'ముందు వెనక' —చిలకమర్తి. Blind Poet Blind Lion ట రంజిత్ సింగ్

'టైపిష్టు?'.. "యిస్‌సర్!" "Express letter" —టక్ టక్ టక్. ఎక్స్‌ప్రెస్ లెటర్ అంటే. అత్యుత్సాహాన్ని వ్యక్తపరచు —no no కామన్‌నౌన్‌కి ముందు ఆర్టికిల్ వుండి తీరాలి.—జె వి. రమణయ్య గ్రామరు a an ఇండెఫినిట్ ఆర్టికల్సు. ఇల్లాంటివి పేపర్లోపడవ్. హారి దీంతస్సా దియ్యా కాపీమాట మరచే పొయ్యాను పరీక్షలో కాపీచేస్తే తంటా. ఇక్కడ చెయ్యకపోతే. "బోయ్? కార్బన్‌పేపర్!" .డిస్క్రైబ్ స్పెల్లింగ్. dis ఆ ఇయస్సా? "dictionery" టక్ టక్ క్లింగ్ క్లింగ్... టెలిఫోన్ కాల్. చంటికుర్రాడి ఏడుపు. Attend అయ్యేవరకు గొడవ మానవు .."హల్లో!"— 'Sorry. లేవు స్టాకులో!'— .టక్ టక్ టక్...

టైపురైటర్ ఎవడు కనిపెట్టాడో?...జేమ్సువాట్— స్టీమ్ ఇంజన్.. రైలు...మా వూరికి టిక్కెట్టు. 1-4-6... దుంపతెగా Tha పట్టింది. t పట్టలేదు. ఇంటిదగ్గర కాఫీ పట్టలేదు కుర్రాడికి..."షటప్. మైండ్ దివర్క్—అంత రాత్రి" కొట్టెయ్యాలి అంతా. Score out—Badminton court లో స్కోరవుట్ ప్లీజ్. "సార్..." నన్ను ఒకడు సార్ అంటే, నేనొకణ్ని సార్ అనాలి చిత్రం! కాంభోజరాజు 10వ తారీఖు విడుదల. "రిపరెన్సులెటర్ ఇవ్వలేదండి" "look to the file"—టిక్ టిక్ టిక్. .

"ఏక్ పైసాలాప్ భోజన్‌కువాస్తే". "ఫోరాఫోరేషన్‌రోజులు"—రేషన్ ఆపరేషన్. పక్కనేకదూ హాస్పిటల్. పోనీ ఓ దబ్బిస్తేం? టక్ టక్ టక్. క్లింగ్ క్లింగ్. చంటిపిల్లా ఓ ఏడుపు. హలో. (అలో లక్ష్మణో!)—నంబర్ రాంగ్ ప్లీజ్...నిజంగా నావి బెంటిల్ ఫింగర్స్ చెప్పినట్లు ఏంచేస్తాయి. లేడీ ఫింగర్సుతో పప్పులుడకవుట—మా ఆవిడ. . లేడీ టైపిస్టు నపాయింట్ చెయ్యమంటే మేనేజరుని? .అమ్మో. ఇంకేమైనా వుందా?

పోష్టువార్‌లో మన చిత్రాలు బాగుపడలాయిట... మాయలోకం...రామబ్రహ్మం తుపాన్ లేకుండా చిత్రం తియ్యడుట. ఆంధ్రదేశంలో తుపాను చాలా నష్టం కల్గజేసింది ..'హల్లో మై డియర్.. "సార్! ఫ్రెండు

వచ్చేడు సాకోసం." "ఫైవ్ మినిట్సులో రావాలి"— Very glad to meet you—etc., Excuse me పనుంది. సాయంత్రం కలుద్దాం. గుడ్ బై! టక్ టక్ 3 ఉత్తరాలేనా టైపుచేసింది?"—అంతరాత్మ ప్రాంప్టింగ్ లేదు..."త్వరగా పూర్తి చెయ్యాలి పనంతా!" "Yes Sir."—

అమ్మయ్య. అయింది yours faithfully నేనా?— "మైండ్ది వర్క్" అంతరాత్మ. అరెరే...పాపం. అరటి పండు తొక్కమీద హైహీల్డుషూ. కీ ర్ ర్ ర్ . ఆ అమ్మాయి. కరాలు వెనక్కి కాళ్లుముందుకీ.. కాళిదాసు. జెండా క్రముందుకీ. జెండా వెనక్కి...శకుంతల్లో . పాపం శాంతారాం పర్బత్ పే అప్నా డేరా అప్రిషియేబుల్‌గా లేదుట. .వెల్లకిలాబడింది (పిల్లమాట) సాష్టాంగం కాదు. పడంగం. ఆడంగులు మొగంగులు—నాన్సెన్సు . పక్కనే హాస్పెటల్ . హాస్పెటల్, డాక్టర్, నర్సు, పేటంట్ ఇంకా ఎవరూ తియ్యలేదు.

3వ లెటరు మొదలెట్టాలి ... బూట్‌పాలిష్ సార్! పోలిష్ ప్రభుత్వం? ఏం తేలిందో చివరకి . "త్వరగా" అంతరాత్మ. దీని బాధేమిటోయ్ నాకు? . టీ వేళయింది .. టక్ టక్ అడ్వాన్సు ఇస్తాడా ఇవేళ?..."ఏయ్ మిస్టర్! ఇంపీరియల్ బాంక్ చెక్కుబుక్కు ఎక్కడ?" "I don't know"— బలే అల్లిటరేషన్ అడ్వాన్సు ఇవ్వకపోతే చెక్కుబుక్కు తుక్కు. .టక్ టక్ టక్ To the controller of...స్వభావాలకి కంట్రోల్ లేకుండా పోతూంది. అహంభావం .. "3 నిముషాల్లో కావాలి లెటర్!" "Yes Sir". టక్ టక్.. బోయ్ ఎక్కడ?" "పోష్టుకెళ్లాడు."

సీరియస్‌గా పని చెయ్యాలి!...ఛ ఛ. అంతా తగులడిపోయింది ..కీ ర్ ర్ ర్, పరపర్ ..వేస్టుపేపరు బేస్కెట్‌లో ఫైల్ చెయ్యాలిది B A., B.L., సూట్ ఫైల్ చేసాట్ట, పక్క కంపెనీమీద ..అన్నట్టు చాకలాడు సూట్ తేనేలేదు. రేపటి కెల్లా.. సీరియస్‌గా పని...టక్‌టక్... కన్నాంబ, సి. యస్. ఆర్... నేటి రాత్రి మాయలోకం అద్భుత సృష్టి జి. రా... వెళ్లి పోయిందేకారు ... మా తమ్ముడు 'నేటి రాత్రి' అనే సినీమా అనుకున్నాట్ట చిన్నప్పుడు . ఓసారి మా వూరు వెళ్లిరావాలనివుంది. .ఇంకా చాలావుందే వర్కు ..టక్ టక్ టక్...సెలవిస్తాడా?... సీరియస్‌గా.. మేనేజరు త్వరగాటపాకట్టేస్తే? . ఫస్ అపార్థంవచ్చింది. అర్థం పెడర్థ ..చిన్నప్పుడి మాటలు . శాంతం పాపం . అంటే శాంతంగావుంటే పాపమని కాదు కదా! టక్ టక్ .ఇంతకీ మేనేజరు త్వరగా పోష్టు పంపిస్తే, లెటర్స్ ఈ వేళకి టైపు చేయక్కరలేదు. "సార్ దీని రిప్లై నిన్ననే వచ్చింది. ఇప్పుడో వుత్తరం రాయక్కర్లేదు కదూ!"— "ఒ! థేంక్స్."— సంతోషంగా వున్నాడు. ఇప్పుడడిగేస్తే, ఎడ్వాన్స్? .సీరియస్‌గా... తర్వాత లెటర్ .. .....

అసలు టైపింగే గుండెజబ్బు ..గుండెజబ్బులకు, నరముల నిస్సత్తువకు ..ఏ పేపర్లో చెప్మా .."చెప్మాలేదు. ఉప్మాలేదు. పంచెయ్యవోయ్!" ఈ అంతరాత్మ ప్రబోధంతో బాధపడ లేకండా వున్నాను ..టక్ టక్ .. "గుడ్మోర్ణిం బాబయ్య!" "ఫో! ఇదా ఫీసు!"—అయితే ఏమో?...నా కెందుకు!.. టక్ టక్...కమలా మనో మనో మనో మనో మనో నో నో అటు విన్నేకూడదు! . ఆ పక్క గ్రాంఫోను. ఈ పక్క హాస్పిటల్...పాపం ఇందాకా ఆ అమ్మాయి ..

"Take this note"—అడ్వాన్సా? .కాదు షార్ట్ హేండ్ . "yes sir" withe reference to letter No ........yours faithfully . మళ్లీ అబద్ధం . ఆ కంపెనీని దివాలా తీయించే ప్రయత్నం మీదుండికూడా... అబద్ధం టైపు చెయ్యాచ్చా?...అశ్వత్థామాహతః ..పాండవోద్యోగ విజయాలు ..చెల్లపిల్ల . తత్తధాస్తాం! .

"మొన్న కేబుల్ కంపెనీకి రాసిన వుత్తరాన్కి రిమైండర్ ఇస్యూచెయ్!" "yes sir!" ఏడిసినట్లే వుంది ......అమ్మో వినిపిస్తే ఇంకేమేనా వుందా? ..... "Urgent." . .అర్జెంటు కంటే గొప్పది ఎమర్జెంట్. బ్రహ్మ యబ్రహ్మ "ఈడియట్!" అంతరాత్మ ఇమిడియట్ ..క్లింగ్ క్లింగ్ హాలో...ఈ హుం లేరు కనుక్కునిచెప్తా..." "మేనెజరెక్కడ, బోయ్?" "ఏమో సార్!"

బయిటి కెళ్లాడు బయిటున్నాడు . ఫస్ రెండూ తప్పే. "ఎక్కడ కెళ్లాడో తెలియదు" మేనేజర్ లేడు. సిగరెట్ ముట్టిస్తే? టక్ టక్ వచ్చాడంటే, నిండు సిగరెట్ పారెయ్యాలి

"మేనేజర్ మీరేనా?"—"కాదు. ఏం"—"కేబుల్ వైర్ కావాలి."—మరిచి పోకూడదు. కేబుల్ కంపెనీకి రిమైండర్ "ఇప్పుడే వస్తానుండండి" "మళ్లీ వస్తా" సీరియస్ . టక్ టక్ . 7, 8, 9—అబ్బో పది లెటర్లయాయి. ఇంక రెండే కాదు టక్ టక్ వెధవ రిబ్బన్ Exhausted రిబ్బన్ కాదు Ink I mean

మీనం చేప నక్షత్ర ఫలితాలెలా వున్నాయో?."

డర్ డ్రాబ్ క్రీర్ అరికారొస్తుంటె చచ్చిపోను కుర్రాడు బతికేడుగా! ఇంకా ఏడుస్తోందెందుకో తల్లి అదే తల్లి ప్రేమ, ప్రేమ్ అదీబ్ హిందూ బ్రాహ్మడుట "బొంబాయివాలా హొక్కునా, గడ్డం మీసం హొక్కునా!"—"బోయ్" అప్పుడే వుండాయించేసేడు

ఈ పాటికి సిగరెట్టూ దేసుండనే! షేపింగ్ షాప్ కాంభోజరాజు ఫష్టు షోకి వెళ్లాలి ఎడ్వాన్సివ్వండే?.

"టక్ టక్ I beg to remain I beg my bread from door to door సెకండ్ ఫారంలో ఆ మేష్టర్ని తల్చుకుంటే వళ్లుపులకరిస్తోంది "సార్" "ఎక్కడికెళ్లావ్" "మేనేజర్కి కొడుకుట్టాడు". థేంకు you, baby, డ్రింకి ఫుట్టావ్! సెలవిస్తాడేమో?. "ఆఫీసు క్లోజ్ చేసేమన్నాడు సార్." God bless the child . రోజూ ఇలాటిదే ఏదోవస్తే? అరె ఎడ్వాన్సు ఇవ్వనే లేదే? పోన్లే రేపు . నేటి రాత్రి సి. యస్ ఆర్ రేపు రాత్రివుంటాడు చాలా రోజుల్నడుస్తుంది కాంభోజ . హాఁ. గుడ్ బై .

★


# G' SMITH & Co.

**JEWELLERS & SILVERSMITHS**

**217, GOVINDAPPA NAICK STREET, G.T., MADRAS**

Reputed to sell Sovereign Gold and SILVER-WARE, and for making and promptly delivering all orders received in person or by mail

★

గ్యారంటీతో నవరను బంగారు నగలు, వెండి సామానులు విక్రయించడానికి, ఆర్డరుపై తయారుచేసి సకాలమున కివ్వడానికి పేరుపొందిన సంస్థ.

| | |
|---|---|
| ప్రొప్రయిటర్ | 217, గోవిందప్పనాయక్ వీధి, |
| యం. సుబ్రహ్మణ్యం | జి టి మదరాసు. |